• ఈ వారం విద్యలో..

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
జనరల్ స్టడీస్- హిస్టరీ	జనరల్ స్టడీస్- పాలిటీ		General Studies- Current Affairs	జనరల్ స్టడీస్- ఇండియన్ ఎకానమీ	జనరల్ స్టడీస్- కరెంట్ అఫైర్స్(జె.మీ.)	లెర్న్ ఇంగ్లిష్/ Learn English
IBPS POs Prelims Grand Test	IBPS POs Prelims Grand Test		JEE Main - Maths	JEE Main- Physics	JEE Main- Chemistry	General Studies- Current Affairs

భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిగా ఎన్నిసార్లు కొనసాగవచ్చు?

పి. మోహన్‌రావు
లెక్చరర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వారిలో ఎవరిని ఎన్నిక ద్వారా కాకుండా కార్య నిర్వాహక శాఖ ఉత్తర్వుల ద్వారా నియమిస్తారు?
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
3) గవర్నర్ 4) లోక్‌సభ స్పీకర్

జ. 3;
వివరణ: భారత రాజ్యాంగం 6వ భాగంలో ఉన్న 155వ అధికరణ ప్రకారం, భారత దేశంలోని వివిధ రాష్ట్రాల గవర్నర్లను కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు, భారత రాష్ట్రపతి జారీచేసే కార్య నిర్వాహక ఉత్తర్వుల మేరకు గవర్నర్లను నియమిస్తారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని భారత పార్లమెంట్ ఎన్నుకుంటుంది. లోక్‌సభ స్పీకర్‌ను లోక్‌సభ సభ్యులు సాధారణ మెజారిటీతో ఎన్నుకుంటారు.

2. కింది వారిలో ఎవరు తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి ఇవ్వాలి?
1) రాష్ట్రపతి 2) గవర్నర్
3) లోక్‌సభ స్పీకర్
4) హైకోర్టు న్యాయమూర్తులు

జ. 1;
వివరణ: భారత రాజ్యాంగం అధికరణ 56(1)a ప్రకారం రాష్ట్రపతి తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి ఇవ్వాలి. రాష్ట్రాల గవర్నర్లు తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి ఇవ్వాలి. లోక్‌సభ స్పీకర్ తన రాజీనామా పత్రాన్ని డిప్యూటీ స్పీకర్‌కు, హైకోర్టు న్యాయమూర్తులు తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి ఇస్తారు.

3. కింది వారిలో ఎవరిని తొలగించడానికి పార్లమెంట్ తీర్మానం అవసరం లేదు?
1) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు
2) రాష్ట్రపతి 3) ఉపరాష్ట్రపతి
4) గవర్నర్

జ. 4;
వివరణ: భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాల గవర్నర్లను కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రపతి ఎప్పుడైనా తొలగించవచ్చు. వీరిని తొలగించడానికి పార్లమెంటు తీర్మానం అవసరం లేదు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించాలంటే పార్లమెంటు తీర్మానం అవసరం.

4. కింది వారిలో ఎవరిని ప్రజలు నేరుగా ఎన్నుకోవడం జరగదు?
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
3) గవర్నర్ 4) పై వారందరూ

జ. 4;
వివరణ: ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. కాబట్టి వారిది పరోక్ష ఎన్నిక. గవర్నర్‌ను ప్రజలు గాని, ప్రజా ప్రతినిధులు గాని ఎన్నుకోరు. కేంద్ర ప్రభుత్వం సలహా మేరకు రాష్ట్రపతి నియమిస్తారు.

5. కింది వారిలో ఎవరి పదవీ కాలం రాష్ట్రపతి అభీష్టం మేరకు మాత్రమే ఉంటుంది?
1) ఉపరాష్ట్రపతి
2) ప్రధాన ఎన్నికల కమిషనర్
3) అటార్నీ జనరల్
4) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

జ. 3;
వివరణ: భారత రాజ్యాంగం 76వ అధికరణ ప్రకారం అటార్ని జనరల్ పదవీ కాలం రాష్ట్రపతి అభీష్టం, సంతృప్తి మేరకు మాత్రమే ఉంటుంది. భారత రాజ్యాంగం 67(a) అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి పదవీ కాలం ఐదు సంవత్సరాలు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ కాలం 65 సంవత్సరాలు నిండే వరకు, ప్రధాన ఎన్నికల కమిషనర్ 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు నిండే వరకు పదవిలో ఉంటారు.

6. కేంద్ర కార్య నిర్వాహక శాఖలో ఎవరెవరు ఉంటారు?
1) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి
2) ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు
3) అటార్ని జనరల్ 4) పై వారందరూ

జ. 4;
వివరణ: భారత రాజ్యాంగం 53వ అధికరణ ప్రకారం భారత రాష్ట్రపతి కార్యనిర్వహణాధికారాలు కలిగి ఉంటారు. అంటే భారత దేశం పరిపాలన రాష్ట్రపతి పేరు మీద కొనసాగుతుంది. రాష్ట్రపతి మరణం, తొలగింపు, రాజీనామా వంటి సందర్భాలలో ఉపరాష్ట్రపతి 6 నెలల వరకు రాష్ట్రపతిగా కొనసాగవచ్చు (అధికరణ 65). కాబట్టి ఉపరాష్ట్రపతి కార్యనిర్వాహక శాఖలో భాగం. రాజ్యాంగంలోని 74(1) అధికరణ ప్రకారం ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని మంత్రిమండలి ఇచ్చే సలహా మేరకు రాష్ట్రపతి తన అధికారాలను ఉపయోగించాలి. కాబట్టి వాస్తవ కార్య నిర్వహణాధికారాలు ప్రధానమంత్రి, మంత్రి మండలి చేతిలో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వానికి పరిపాలనలో న్యాయ సలహాలు అటార్ని జనరల్ ఇస్తారు, కాబట్టి ఆయన కూడా కార్య నిర్వాహక శాఖలో భాగం.

7. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిగా ఎన్నిసార్లు కొనసాగవచ్చు?
1) 2 2) 3
3) 4 4) ఎన్నిసార్లైనా

జ. 4;
వివరణ: భారత రాజ్యాంగంలోని 57వ అధికరణ ప్రకారం రాష్ట్రపతిగా ఎన్నిసార్లైనా ఉండవచ్చు. కానీ భారతదేశ సాంప్రదాయం ప్రకారం రాష్ట్రపతిగా రెండుసార్లు మాత్రమే కొనసాగాలి. ఈవిధంగా భారత రాజ్యాంగ పరిషత్ ఒక అభిప్రాయానికి వచ్చింది. భారతదేశం మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ రెండుసార్లు మాత్రమే కొనసాగారు. అది నేడు సాంప్రదాయకంగా కొనసాగుతుంది.

8. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ అర్హతల్లో ముగ్గురికి వర్తించే అంశాలు ఏవి?
1) భారతీయ పౌరుడై ఉండాలి
2) 35 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి
3) ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు
4) పైవన్నీ

జ. 4;
వివరణ: భారత రాజ్యాంగంలోని 58(2) అధికరణ ప్రకారం రాష్ట్రపతి, 66(4) అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి, 158(2) అధికరణ ప్రకారం రాష్ట్రాల గవర్నర్లు ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు. మిగతా అంశాలు కూడా పై అందరికీ వర్తిస్తాయి.
నోట్: రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, కేంద్రమంత్రి, రాష్ట్రమంత్రి మొదలగు పదవులు ప్రభుత్వ ఉద్యోగం కిందకు రావు.
నోట్: ఎంపీ, ఎంఎల్ఏలుగా పనిచేస్తూ పోటీచేస్తే వారు ప్రమాణ స్వీకారం చేయగానే వారి పదవులు రద్దు అవుతాయి.

9. రాష్ట్రపతిగా పోటీచేయాలంటే ఆయన అభ్యర్థిత్వాన్ని ఎంత మంది ప్రతిపాదించాలి?
1) 50 మంది ఎంపీలు లేదా ఎంఎల్ఏలు
2) 20 మంది ఎంపీలు లేదా ఎంఎల్ఏలు
3) 40 మంది ఎంపీలు లేదా ఎంఎల్ఏలు
4) 20 మంది ఎంపీలు మాత్రమే

జ. 1;
వివరణ: రాష్ట్రపతిగా పోటీచేయాలంటే ఆయన అభ్యర్థిత్వాన్ని 50 మంది ఎంపీలు గాని, 50 మంది ఎంఎల్ఏలు గాని ప్రతిపాదించాలి. ఉపరాష్ట్రపతి విషయంలో అయితే 20 మంది ఎంపీలు ప్రతిపాదిస్తే సరిపోతుంది.

10. రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు ఉండి, ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు లేనివారు?
1) 12 మంది రాజ్యసభ నామినేటెడ్ సభ్యులు
2) ఇద్దరు లోక్‌సభ ఆంగ్లో ఇండియన్‌లు
3) విధాన సభ సభ్యులు (ఎంఎల్ఏలు)
4) లోక్‌సభ సభ్యులు

జ. 3;
వివరణ: వివిధ రాష్ట్రాల విధాన సభలకు (ఎంఎల్ఏ) ఎన్నికైన ఎంఎల్ఏలకు రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు ఉంటుంది. కానీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎంఎల్ఏలకు ఓటు హక్కు ఉండదు. అదే విధంగా రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కులేని 12 మంది రాజ్యసభ నామినేటెడ్ సభ్యులకు, లోక్‌సభలో ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌కు ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు ఉంటుంది.

11. రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు ఉండి ఆయనపై పెట్టిన అభిశంసన తీర్మానంపై ఓటు లేనివారు?
1) రాజ్యసభ నామినేటెడ్ సభ్యులు (12 మంది)
2) లోక్‌సభ ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్
3) విధాన సభకు ఎన్నికైన సభ్యులు (ఎంఎల్ఏలు)
4) రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు

జ. 3;
వివరణ: రాష్ట్రపతి ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభలకు ఎన్నికైన సభ్యులు, వివిధ రాష్ట్రాల విధాన సభలకు ఎన్నికైన ఎంఎల్ఏలకు ఓటు హక్కు ఉంటుంది. కానీ ఆయనపై పెట్టిన అభిశంసన తీర్మానంపై ఓటు వేసే హక్కు పార్లమెంటులోని మొత్తం సభ్యులకు ఉంటుంది. ఎన్నికలో ఓటు వేసి, తొలగింపు తీర్మానంపై ఓటు వేయనివారు ఎంఎల్ఏలు మాత్రమే.

12. పార్లమెంటు 2/3 మెజార్టీతో తొలగించే పద్ధతి కింది వారిలో ఎవరికి లేదు?
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి



3) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు
4) కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

జ. 2;
వివరణ: రాష్ట్రపతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మొదలగు వారిని తొలగించాలంటే కచ్చితంగా పార్లమెంటు ఉభయ సభలు 2/3 వంతు మెజార్టీతో తీర్మానం చేయాలి. ఉపరాష్ట్రపతిని తొలగించాలంటే సాధారణ మెజారిటీ సరిపోతుంది.

13. కింది వారిలో ఎవరి జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు?
1) ఉపరాష్ట్రపతి 2) గవర్నర్
3) అటార్ని జనరల్
4) హైకోర్టు న్యాయమూర్తులు

జ. 3;
వివరణ: రాజ్యాంగంలోని 76వ అధికరణ ప్రకారం అటార్ని జనరల్ జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు. ఉపరాష్ట్రపతి, గవర్నర్, హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది.

14. ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయితే ఎన్ని రోజుల లోపల ఆ ఖాళీని భర్తీ చేయాలి?
1) 6 నెలలు 2) ఒక సంవత్సరం
3) సాధ్యమైనంత త్వరగా
4) రాజ్యాంగం స్పష్టం చేయలేదు

జ. 3;
వివరణ: భారత రాజ్యాంగంలోని 68(2) అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయితే సాధ్యమైనంత త్వరగా ఖాళీని భర్తీ చేయాలని పేర్కొనడం జరిగింది. అయితే రాష్ట్రపతి పదవి ఖాళీ అయితే 6 నెలలు లోపల ఆ ఖాళీను భర్తీ చేయాలని రాజ్యాంగం స్పష్టం చేయడం జరిగింది.

15. కింది వారిలో ఎవరి తొలగింపు తీర్మానాన్ని ముందుగా రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి?
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
3) ప్రధాన ఎన్నికల కమిషనర్
4) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

జ. 2;
వివరణ: భారత రాజ్యాంగంలోని 67(బి) అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి తొలగింపు తీర్మానాన్ని ముందుగా రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి. ఆ తీర్మానాన్ని రాజ్యసభ సభ్యులు మెజారిటీ (సాధారణ) తీర్మానంతో ఆమోదిస్తే, తద్వార ఆ తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెడతారు. లోక్‌సభ కూడా సాధారణ మెజారిటీతో ఆమోదిస్తే ఉపరాష్ట్రపతి పదవి నుంచి తొలగిపోతారు. రాష్ట్రపతి, ప్రధాన ఎన్నికల కమిషనర్, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తొలగింపు తీర్మానాన్ని ఏ సభలోనైన ప్రవేశపెట్టవచ్చు. అయితే రెండు సభలు విడివిడిగా 2/3 వంతు తీర్మానంతో ఆమోదించాలి.

16. కింది ఎవరి ఎన్నికలో పార్లమెంటు ఉభయ సభల మొత్తం సభ్యులు (ఎన్నికైన+ నామినేట్) పాల్గొంటారు?
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
3) స్పీకర్ 4) డిప్యూటీ స్పీకర్

జ. 2;
వివరణ: భారత రాజ్యాంగంలోని 66(1) అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలో పార్లమెంటుకు ఎన్నికైన, రాష్ట్రపతి నామినేట్ చేసిన మొత్తం సభ్యులు పాల్గొంటారు. అయితే రాష్ట్రపతి ఎన్నికలో పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు మాత్రమే పాల్గొంటారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను పార్లమెంటులోని దిగువ సభ అయిన లోక్‌సభ సభ్యులు మాత్రమే ఎన్నుకుంటారు.

17. భారత ఉపరాష్ట్రపతి పదవిని ఏ దేశ ఉపాధ్యక్ష పదవితో పోలుస్తారు?
1) అమెరికా 2) ఫ్రాన్స్
3) దక్షిణాఫ్రికా 4) కెనడా

జ. 1; **వివరణ:** భారత ఉపరాష్ట్రపతి పదవిని అమెరికా ఉపాధ్యక్షుని పదవితో పోలుస్తారు. ఉపరాష్ట్రపతి పదవి ఏర్పాటు చేయాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించింది హెచ్.వి. కామత్. భారతదేశంలో నిరంతర రాజకీయ ప్రక్రియ కొనసాగడం కోసం ఈ పదవి ఏర్పడింది.

సాక్షి SAKSHI EDUCATION
JEE MAIN
• Quick Review
• Bit Banks Practice tests
• Previous Papers
Visit: www.sakshieducation.com

epaper.sakshi.com